# Phone call between Prime Minister ShriNarendraModi and His Excellency Abdel Fattah Al-Sisi, President of Egypt

May 26, 2020

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఈజిప్టు అధ్యక్షుడు గౌరవనీయ అబ్దెల్ ఫతాహ్ అల్-సిసీ మధ్య ఫోన్ కాల్

మే 26, 2020

ఈజిప్టు అధ్యక్షుడు గౌరవనీయ అబ్దెల్ ఫతాహ్ అల్-సిసీ, ఆ దేశ ప్రజలకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు టెలిఫోన్ సంభాషణలో ఈద్-ఉల్-ఫితర్ అభినందనలను తెలియజేశారు.

ఈ అభినందనలకు ప్రతిస్పందిస్తూ, ఈజిప్టు అధ్యక్షుడు భారత్ మరియు ఈజిప్టులు ప్రపంచంలోనే అత్యంత పురాతన నాగరికతలని ప్రస్తావించారు. ద్వైపాక్షిక సంబంధాలు వేగంగా వృద్ధి చెందుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

కోవిడ్-19 సంక్షోభం సందర్భంగా ఈజిప్టులోని భారతీయుల సంక్షేమం, భద్రత కోసం ఈజిప్టు అధికారులు అందిస్తున్న సహకారాన్ని ప్రధాన మంత్రి కొనియాడారు.

ముందుగా అనుకున్న విధంగా ఈ ఏడాది జరగాల్సిన తన ఈజిప్టు పర్యటన కోవిడ్-19 మహమ్మారి వల్ల వాయిదా పడటాన్ని ప్రస్తావిస్తూ, పరిస్థితులు అనుకూలించిన వెంటనే సాధ్యమైనంత త్వరగా అధ్యక్షుడు సిసీని కలవాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ**
**మే 26, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.